అధిక సాంద్రత పత్తి పంటను పరిశీలిస్తున్న అధికారులు

అధిక సాంద్రత పత్తి సాగు చేయాలి

ఖిలావరంగల్, అక్టోబర్ 17: రైతులు అధిక సాంద్రత పత్తి సాగు చేయడం వల్ల కూలీల ఖర్చుతోపాటు పంట కాలం తగ్గుతుందని డీఏవో అనురాధ అన్నారు. తూర్పుకోటలో రైతు వనపర్తి కరుణాకర్ అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేసిన పత్తి పంటను కేవీకే ఆధ్వర్యంలో గురువారం పరిశీలించారు. అనంతరం రైతు వేదికలో అవగాహన సదస్సు నిర్వహించారు.

అధిక సాంద్రత పత్తి సాగు వల్ల ఎక్కువ దిగుబడి వస్తుందని, ఇతర పంటల సాగుకు వీలుగా ఉంటుందన్నారు. కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ రాజన్న మాట్లాడుతూ జిల్లాలో 360 ఎకరాల్లో అధిక సాంద్రత పద్ధతితో పత్తి సాగు చేస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది నాణ్యత పరీక్ష కూడా చేపట్టామని, గులాబీ రంగు పురుగు ఉధృతి చాలా వరకు తగ్గుతున్నదన్నారు. కార్యక్రమంలో వరంగల్ ఏవో రవీందర్‌రెడ్డి, గీసుగొండ ఏవో హరిప్రసాద్, కేవీకే యంగ్ ప్రొఫెషనల్ హర్షారెడ్డి, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులు అవలంబించాలి

రాయపర్తి: రైతులు సరైన యాజమాన్య పద్ధతులు అవలంబిస్తే ఆశించిన దిగుబడి సాధిస్తారని ఏవో గుమ్మడి వీరభద్రం సూచించారు. మండలంలోని తిర్మలాయపల్లి, రాయపర్తి, కొండూరు, రాగన్నగూడెం, మొరిపిరాలలో పంట క్షేత్రాలను ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వరి పంటలో దోమకాటు, సుడిదోమ వ్యాప్తి కన్పిస్తున్నదని, రైతులు వ్యవసాయాధికారుల సూచనలు, సలహాల మేరకు మందులు పిచికారీ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఈవోలు కడుదూరి రాజేశ్, ఉడుత సాయిప్రసాద్, కురుమ క్రాంతికుమార్, వల్లెరావు మనస్విని, బోంపెల్లి కావ్య పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి

పర్వతగిరి: నృత్యం చేస్తున్న విద్యార్థినులు

చెన్నారావుపేట/ఖానాపురం/పర్వతగిరి, అక్టోబర్ 17: విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలని మండల కళా ఉత్సవ్ పోటీల కన్వీనర్ మనుపాటి పాపమ్మ అన్నారు. జల్లి హైస్కూల్‌లో గురువారం మండలస్థాయి కళా ఉత్సవ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు విధిగా పోటీల్లో పాల్గొనేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు వరంగల్ నగరంలో జరగనున్న జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం జగన్మోహన్, కాంప్లెక్స్ హెచ్ఎం ప్రభాకర్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఖానాపురంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కళాఉత్సవ్ మండలస్థాయి సంగీతం, డాన్స్, థియేటర్ ఆర్ట్స్, విజువల్ ఆర్ట్స్, కథా కథనంపై పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన వారిని జిల్లాస్థాయికి ఎంపిక చేసినట్లు ఎంఈవో శ్రీదేవి తెలిపారు. హెచ్ఎం విజయ, ఆరిఫ్ హుస్సేన్, చంద్రమౌళి, రవికుమార్, నాయుడు పాల్గొన్నారు. పర్వతగిరిలోని జడ్పీ హెచ్ఎస్‌లో మండలస్థాయి కళా ఉత్సవ్ పోటీలు నిర్వహించారు. మండలస్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ఎంఈవో లింగారెడ్డి తెలిపారు. హెచ్ఎంలు పాక రమేశ్‌బాబు, భిక్షపతి, కో ఆర్డినేటర్లు డాక్టర్ భాస్కర్, జయరాజ్, న్యాయ నిర్ణేతలుగా శాంతికిరణ్, తిరుమల, సుభాషిణి, లలిత, రాధాకృష్ణకుమారి, కిషన్, శ్రీను పాల్గొన్నారు.

విద్యార్థుల గ్రామాల సందర్శన

సర్వే చేస్తున్న విద్యార్థులు

పర్వతగిరి/గీసుగొండ, అక్టోబర్ 17: వనితా అచ్యుత పాయ్ విద్యాలయ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఎంఎల్‌టీ, ఎంపీహెచ్‌డబ్ల్యూ(ఎఫ్) అభ్యసిస్తున్న విద్యార్థులు గురువారం దౌలత్‌నగర్, అన్నారం పెద్ద తండా, రావూర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలతోపాటు ఆరోగ్య సమస్యలు తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామస్తులకు సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ ఉదయ్‌రావు, కళాశాల ప్రిన్సిపాల్ జనార్దన్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపకులు పాల్గొన్నారు. స్టడీ టూర్‌లో భాగంగా పీజీ మొదటి సంవత్సరం విద్యార్థులు గీసుగొండ మండలంలోని కోనాయిమాకుల గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇచ్చిన రుణాలు, లబ్ధిదారులు ఏర్పాటు చేసుకున్న షాపులను పరిశీలించారు. గ్రామాభివృద్ధిని కార్యదర్శి హేమలత వారికి వివరించారు.

అధ్యాపకులకు జీతాలిచ్చేదెట్లా..?

- ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం
- ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి
- ప్రైవేట్ కళాశాలల నిర్వాహకుల ఆవేదన


ఎమ్మెల్యే దొంతికి వినతిపత్రం ఇస్తున్న యాజమాన్యాలు, లెక్చరర్లు

నర్సంపేట, అక్టోబర్ 17: ఆర్థిక ఇబ్బందులతో అధ్యాపకులకు జీతాలు ఇవ్వలేకపోతున్నామని, వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని ప్రైవేట్ కళాశాలల నిర్వాహకులు జీజుల సాగర్, గోగుల ప్రభాకర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు గురువారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని పట్టణంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వంతో మాట్లాడి మూడేళ్ల బకాయిలను విడుదల చేయించాలని కోరారు. కళాశాలలకు పెండింగ్ నిధులు విడుదలయ్యేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా దొంతి మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి బకాయిలు విడుదలయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మోర్తాల రామ్‌రాజ్, బోనగాని రవీందర్, తిరుపతి, రాజేశ్ పాల్గొన్నారు.

బకాయిలను చెల్లించాలి

పోచమ్మమైదాన్: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు కోరారు. ఇంటర్, డిగ్రీ, పీజీ, బీటెక్ కోర్సులు చదివిన, చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ, ఈబీసీ విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి, విద్యారంగాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, కళాశాలల యాజమాన్యాలు లెక్చరర్లకు వేతనాలు చెల్లించకపోవడం వల్ల ఇంటి అద్దెలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరో నాలుగు రోజులు చూసి నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు.

విధుల్లో చేరిన 34 మంది టీచర్లు

నర్సంపేటరూరల్/పర్వతగిరి, అక్టోబర్ 17: మండలంలో 34 మంది నూతన ఉపాధ్యాయులు గురువారం విధుల్లో చేరారు. మండలవ్యాప్తంగా 24 మంది ఎస్జీటీలకు 20 మంది, 14 మంది స్కూల్ అసిస్టెంట్లు విధుల్లో చేరారు. ప్రధానోపాధ్యాయులకు జాయినింగ్ ఆర్డర్ కాపీలను అందించారు. నూతన ఉపాధ్యాయులకు ఎంఈవో సారయ్యతోపాటు హెచ్ఎంలు, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, పర్వతగిరి మండలంలో 14 మంది టీచర్లు విధుల్లో చేరినట్లు ఎంఈవో అధికారి గాయపు లింగారెడ్డి తెలిపారు. నూతన ఉపాధ్యాయులకు ఆయన శుభాకంక్షలు తెలిపారు.

పట్టపగలే ఇంట్లో చోరీ

గిర్మాజీపేట, అక్టోబర్ 17: పట్టపగలే ఇంట్లో చోరీ జరిగిన ఘటన నగరంలో చోటుచేసుకుంది. ఇంతెజార్‌గంజ్ సీఐ ఎంఏ షుకూర్ కథనం ప్రకారం.. దేశాయిపేట ఎన్‌టీఆర్ నగర్‌కాలనీలో నివాసముంటున్న ఎస్‌కే హీనాసుల్తానా ఇంట్లో బుధవారం 12.30 గంటలకు గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి ఆరు తులాల బంగారం, 45 తులాల వెండి, కొంత నగదును ఎత్తుకెళ్లారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు

చెన్నారావుపేట/సంగెం, అక్టోబర్ 17: ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ద్రాక్షాయిని రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం జయ గురువారం తెలిపారు. ఈ నెల 19, 20న వరంగల్‌లోని ఇన్‌ఫ్రా జీనెస్ పాఠశాలలో రాష్ట్రస్థాయి పోటీలు జరగనున్నట్లు తెలిపారు. బాలికను ఉపాధ్యాయులు అభినందించారు. అలాగే, రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు సంగెం జడ్పీహెచ్ఎస్ విద్యార్థినులు ఎంపికైనట్లు హెచ్ఎం కె.విజయ, పీడీ ముఖర్జీ తెలిపారు. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న జీ చిన్ను, బి.లక్ష్మీప్రసన్న ప్రతిభ కనబర్చినట్లు పేర్కొన్నారు.

బరపాటి గోపికి డబుల్ డాక్టరేట్

వరంగల్, అక్టోబర్ 17: ఏవీవీ జూనియర్ కళాశాలలో వ్యాయామ అధ్యాపకుడిగా పని చేస్తున్న బరపాటి గోపి డబుల్ డాక్టరేట్ సాధించారు. రాష్ట్రంలోనే తొలి డబుల్ డాక్టరేట్ పూర్తి చేసిన పీఈటీగా గుర్తింపు పొందారు. రాజస్థాన్‌లోని సన్‌రైస్ యూనివర్సిటీ గోపికి డాక్టరేట్ ప్రదానం చేసింది. క్రీడల్లో మానసిక, శారీరక వ్యూహాలను మెరుగుపర్చడంపై చేసిన పరిశోధనకు ఆయనకు రెండో డాక్టరేట్ వచ్చింది.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

- వరంగల్ తూర్పు మాజీ నన్నపునేని నరేందర్
- కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

జై తెలంగాణ నినాదాలు చేస్తున్న నన్నపునేని

గిర్మాజీపేట, అక్టోబర్ 17: వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తనూ కంటికి రెప్పలా కాపాడుకుంటానని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. శివనగర్‌లో నరేందర్ సమక్షంలో గురువారం రాత్రి తెలంగాణ సేవా ట్యాక్సీ, డ్రైవర్స్ అసోసియేషన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ దొనికెల ప్రవీణ్‌గౌడ్, యూనియన్ నాయకులు, 32వ డివిజన్‌కు చెందిన సుమారు 50 మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా నన్నపునేని వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జై తెలంగాణ నినాదాలతో ప్రాంగణం మార్మోగింది. ప్రతి కార్యకర్త వెన్నంటే ఉంటానన్నారు. రానున్న రోజుల్లో మరింత మంది పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో 32, 40వ డివిజన్ల అధ్యక్షులు పొగాకు సందీప్, పూజారి విజయ్, కుడా మాజీ డైరెక్టర్ మోడెం ప్రవీణ్, పరదేశి రాజేశ్, దస్తగిరి, వేణు పాల్గొన్నారు.

ప్రభుత్వాలు పేదల కోసం పని చేయాలి

గీసుగొండ: మాట్లాడుతున్న గాదగోని రవి

గీసుగొండ/వరంగల్‌చౌరస్తా, అక్టోబర్ 17: ప్రభుత్వాలు పేదల కోసం పని చేయాలే తప్ప బడా వ్యాపారుల కోసం కాదని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, రిటైర్డ్ ప్రొఫెసర్ శంకర్‌నారాయణ అన్నారు. గీసుగొండ మండలం హర్జ్యతండా శివారులోని ఓంకార్ స్తూపం వద్ద గురువారం మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ 16వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పేదల సంక్షేమాన్ని మర్చిపోయిందని విమర్శించారు. తెలంగాణలో కార్పొరేట్ శక్తులకు స్వాగతం పలుకుతున్న సీఎం రేవంత్‌రెడ్డి పేదల గురించి ఆలోచించే సమయం లేదా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎంసీపీఐ(యూ) నాయకులు గోనె కుమారస్వామి, రమేశ్, సుకన్య, హంసారెడ్డి, తుకారం నాయక్, నిర్మల, శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే, వరంగల్‌లోని తెలంగాణ రైతు సంఘం కార్యాలయంలో ఓంకార్ 16వ వర్ధంతి సభ నిర్వహించారు. సామాజిక ఉద్యమకారుడు సోమ రామ్మూర్తి హాజరై మాట్లాడుతూ భూస్వాముల ఆగడాలపై మడమ తిప్పని పోరాటం చేసి, పేదలకు భూములు పంచిన భూపోరాట యోధుడు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ స్ఫూర్తి నేటితరం భూపోరాటాలకు చుక్కానిలా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఊరటి అంశాలరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య, కోశాధికారి రవీందర్, అఖిల భారత రైతు సంఘాల సమాఖ్య జిల్లా నాయకుడు ఐతం నగేశ్, రైతు సంఘం సభ్యులు మెకిడ పేరయ్య, పుచ్చకాయల బుచ్చిరెడ్డి, జీ నాగేశ్వర్‌రావు, లడే మోహన్‌రావు, సోమిడి సాంబయ్య, కత్తి సుధాకర్, ఎస్ భిక్షపతి పాల్గొన్నారు.

బాలిరెడ్డికి రాజీవ్‌గాంధీ గ్రామ స్వరాజ్ అవార్డు

అవార్డు అందుకుంటున్న మాజీ సర్పంచ్ అల్లం బాలిరెడ్డి

గీసుగొండ, అక్టోబర్ 17: మరియపురం మాజీ సర్పంచ్ అల్లం బాలిరెడ్డి గురువారం రాజీవ్‌గాంధీ గ్రామ స్వరాజ్ అవార్డు అందుకున్నారు. తన హయాంలో మరియపురం గ్రామాన్ని జాతీయ ఆదర్శ గ్రామ పంచాయతీగా అభివృద్ధి చేశారు. ఈ నేపథ్యంలో ఆగ్రశ్రీ సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో రాజీవ్‌గాంధీ మెమోరియల్ లెక్చర్ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లం బాలిరెడ్డిని ఆహ్వానించి, గ్రామాభివృద్ధికి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా రాజీవ్‌గాంధీ గ్రామ స్వరాజ్ నేషనల్ అవార్డును మాజీ కేంద్రమంత్రి చింత మోహన్, కర్ణాటక రాష్ట్రం ఐదో ఆర్థిక సంఘం చైర్మన్ నారాయణస్వామి చేతుల మీదుగా అవార్డు, ప్రశంసాపత్రం అందించారు. కార్యక్రమంలో కర్ణాటక పంచాయతీరాజ్ ప్రెసిడెంట్ వెంకట్రావ్, ఆగ్రశ్రీ డైరెక్టర్ సుందర్‌రావ్ పాల్గొన్నారు.

నర్సింహనాయక్‌ను పరామర్శిస్తున్న ఎర్రబెల్లి

నర్సింహనాయక్‌కు ఎర్రబెల్లి పరామర్శ

రాయపర్తి, అక్టోబర్ 17: మండలంలోని గణేశ్‌కుంటతండాకు చెందిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహనాయక్‌ను గురువారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. నర్సింహనాయక్ డెంగ్యూ వ్యాధితో హనుమకొండలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎర్రబెల్లి దవాఖానకు చేరుకుని నర్సింహనాయక్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. దయాకర్‌రావు వెంట నాయకులు మునావత్ రాధ, బిల్లా సుభాష్‌రెడ్డి, మునావత్ సుజాత, పొగులకొండ వేణు, మునావత్ రవి నాయక్ ఉన్నారు.

కందకం తీయిస్తున్న తహసీల్దార్, ఎస్సై

ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట

వర్ధన్నపేట, అక్టోబర్ 17: ఆకేరువాగు నుంచి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. అక్రమార్కులు వందల ట్రాక్టర్లతో వాగులోని ఇసుకను వరంగల్ నగరానికి తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పోలీసులు ఎన్ని ట్రాక్టర్లను పట్టుకొని కేసులు నమోదు చేసినా ఇసుక రవాణా మాత్రం ఆగడం లేదు. దీంతో గురువారం తహసీల్దార్ విజయ్‌సాగర్, ఎస్సై చందర్ సిబ్బందితో కలిసి వెళ్లి ఆకేరువాగులోకి ట్రాక్టర్లు వెళ్లే దారులను గుర్తించారు. ఇల్లంద సమీపంలోని చెక్‌డ్యాం పక్క నుంచి వాగులోకి వెళ్తున్నట్లు గుర్తించి ట్రెంచ్ కొట్టించారు. ఇదే తరహాలో కొత్తపల్లి, ల్యాబర్తి దారులపై కందకాలు తీయించాలని భావిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్సై చందర్ మాట్లాడుతూ కేవలం 15 రోజుల్లోనే 8 ట్రాక్టర్లను పట్టుకొని కేసులు నమోదు చేయడంతోపాటు ఇద్దరిని బైండోవర్ చేశామన్నారు. ఇకపై వరుసగా దాడులు నిర్వహిస్తామన్నారు.

తూనికలు, కొలతల అధికారుల తనిఖీలు

పండ్ల విక్రయాలను పరిశీలిస్తున్న లీగల్ మెట్రాలజీ ఆఫీసర్ శ్రీలత

పోచమ్మమైదాన్, అక్టోబర్ 17: నగరంలోని పలు ప్రాంతాల్లో తూనికలు, కొలతల శాఖ అధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండలోని బస్టాండ్, చౌరస్తా, టైలర్ స్ట్రీట్ ప్రాంతాల్లో పండ్లు, చిరువ్యాపారాలను పరిశీలించారు. అధికారికంగా ముద్రించని కౌంటర్ మిషన్లు, బాట్లు వాడుతున్నట్లు గుర్తించారు. దాదాపు 30 చోట్ల తనిఖీలు చేపట్టి, 8 కేసులు నమోదు చేయడంతోపాటు రూ. 4 వేల కాంపౌండింగ్ ఫీజు వసూలు చేసినట్లు ఇన్‌చార్జి లీగల్ మెట్రాలజీ ఆఫీసర్ ఈ శ్రీలత తెలిపారు. కార్యాలయం నుంచి అనుమతి పొందిన కౌంటర్ మిషన్లు, బాట్లు వాడాలని వ్యాపారులకు సూచించారు. తూకంలో మోసం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కాంగ్రెస్ నుంచి ఒకరి బహిష్కరణ

చెన్నారావుపేట, అక్టోబర్ 17: మండలకేంద్రానికి చెందిన కుండె కుమారస్వామిని కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించినట్లు గ్రామ అధ్యక్షుడు తాళ్లపల్లి నర్సయ్య గురువారం తెలిపారు. కొద్ది రోజులుగా ఆయన పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. దీంతో కుమారస్వామిని కాంగ్రెస్ నుంచి బహిష్కరించామన్నారు.

బొడ్డుచింతలపల్లికి ఆర్టీసీ సేవలు

గీసుగొండ, అక్టోబర్ 17: బొడ్డుచింతలపల్లికి ఆర్టీసీ బస్ సేవలను ప్రారంభించినట్లు డిపో మేనేజర్ ధరన్‌సింగ్ అన్నారు. వరంగల్ డిపో నుంచి రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో రెండు ట్రిప్పులు బస్సు నడుస్తుందని ఆయన తెలిపారు. వరంగల్ బస్‌స్టేషన్ నుంచి మొగిలిచెర్ల, బొడ్డుచింతలపల్లి, ఆత్మకూరు వరకు బస్సు నడుస్తుందన్నారు.

వాల్మీకి జయంతిలో పాల్గొన్న అధికారులు

ఘనంగా వాల్మీకి జయంతి

ఖిలావరంగల్/కాశీబుగ్గ, అక్టోబర్ 17: కలెక్టరేట్‌లో గురువారం వాల్మీకి మహర్షి జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్య శారద జ్యోతి ప్రజ్వలన చేసి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి పూజలు చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, బీసీ సంక్షేమ అధికారి పుష్పలత, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. వరంగల్ 14వ డివిజన్ ఎనుమాములలో వాల్మీకి బోయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు పెనుకుల సాంబశివరాజు ఆధ్వర్యంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వల చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

గుంతల్లో పూలు చల్లి నిరసన

ఖిలావరంగల్, అక్టోబర్ 17: వరంగల్ రైల్వే బ్రిడ్జి రోడ్డులో వర్షాలకు పడిన గుంతలను పూడ్చాలని బీజేపీ నాయకులు కోరారు. గురువారం గుంతల్లో గులాబీ పూలు చల్లి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. గుంతల వల్ల రోజూ పదుల సంఖ్యలో వాహనాదారులు ప్రమాదాల బారిన పడి బాధితులు ఆస్పత్రి పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు ముత్తినేని శ్రీనివాస్, ఎం కృష్ణ, అచ్చ రాజు, రాము, ఓదెలు, మల్లయ్య, మొగిలి, నారాయణ, రమేశ్ పాల్గొన్నారు.

గుంతల్లో గులాబీ పూలు చల్లుతున్న బీజేపీ నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ఆదిత్య UPVC Windows Superwisers కావలెను. వెంటనే సంప్రదించగలరు. సెల్ నెంబర్: 9849943483, 8309924558
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

'దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి'

నర్సంపేట, అక్టోబర్ 17: దళితులపై దాడులు చేసిన వారిపై అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు, దళితరత్న కల్లెపల్లి ప్రణయదీప్ మాదిగ డిమాండ్ చేశారు. నర్సంపేటలో గురువారం జరిగిన దళితుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లికి చెందిన జన్ను స్వరూప చిరువ్యాపారం చేస్తుండగా కట్కూరి రాజిరెడ్డి తన ట్రాక్టర్‌తో డబ్బాను ఢీకొట్టినట్లు తెలిపారు. పరిహారం చెల్లించాలని పెద్దమనుషులు తీర్మానించగా, ఇంటికి వెళ్లిన ఆమెను కులం పేరుతో దూషించాడని ఆరోపించారు. అలాగే, నల్లబెల్లి మండలం కానరావుపేటలో కలకోటి గణేశ్, అశోక్, రాజేశ్, సూరమ్మ, పద్మ దసరా సందర్భంగా డప్పు కొట్టుకుంటూ నిలబడిన యువకులపై అకారణంగా దాడి చేశారన్నారు. గణేశ్ తలకు గాయాలయ్యాయని తెలిపారు. దాడి చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

రంగనాథుడిని తాకిన సూర్యకిరణాలు

రంగనాథుడిపై పడిన సూర్యకిరణాలు

కాశీబుగ్గ, అక్టోబర్ 17: వరంగల్ కాశీబుగ్గలోని శ్రీరంగనాథ స్వామి ఆలయంలో రంగనాథ స్వామిపై గురువారం ఉదయం సూర్యకిరణాలు పడ్డాయి. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులతోపాటు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. కార్యక్రమంలో చిలుపూరి సురేశ్, సుల్తానా సమ్మక్క, మౌటం శ్రీనివాస్, కోలా కవిత, విరాటి ప్రకాశ్‌రెడ్డి, రాగుల ప్రసాద్, అర్చకుడు కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు చల్లా పరామర్శ

అనిల్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

గీసుగొండ, అక్టోబర్ 17: బొడ్డుచింతలపల్లి మాజీ సర్పంచ్ కేదాసి అనిల్ గుండె ఆపరేషన్‌తో హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గురువారం హైదరాబాద్‌కు వెళ్లి అనిల్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. చల్లా వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

'గ్రామ సభల్లోనే ఇందిరమ్మ కమిటీలను ఎంపిక చేయాలి'

తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

పర్వతగిరి, అక్టోబర్ 17: గ్రామ సభలు ఏర్పాటు చేసి ఇందిరమ్మ కమిటీలను ఎంపిక చేయాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. గురువారం తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో శంకర్‌నాయక్‌ను కలిసి వినతిపత్రాలు అందజేశారు. గత కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ప్రస్తుతం కాంగ్రెస్ నాయకులను కమిటీలో చేర్చి పాత పరిస్థితిని తీసుకురావొద్దని రాజేశ్వర్‌రావు కోరారు. లేదంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కమలా పంతులు, రైతుబంధు సమితి మండల కో ఆర్డినేటర్ చినపాక శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు చింత్ల పట్ల మాలతీ సోమేశ్వర్‌రావు, ఆమడగాని రాజు, వర్కాల రమేశ్, జి.రాజు, మాజీ ఎంపీటీసీలు మాడ